News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :70 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 28, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మోదీ మళ్లీ గెలిస్తే..
# రిజర్వేషన్లు రద్దు

- 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర: రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ
- దేశాన్ని రిజర్వేషన్ రహిత హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుట్ర అన్న రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ రద్దుపై కిషన్ రెడ్డి, ఈటల, కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్న



సీకే న్యూస్ హైదరాబాద్ : బీజేపీ.. దేశంలో రిజర్వేషన్లను ఎత్తేసే కుట్ర చేస్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రధానిగా మోదీ మళ్లీ గెలిస్తే.. 2025 రిజర్వేషన్లను రద్దు చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు లేని దేశాన్ని ఏర్పాటు చేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేయడానికి మోదీ పనిచేస్తున్నారని.. 1925లో ఆర్ఎస్ఎస్ ఓ టార్గెట్ ను పెట్టుకుందన్నారు. ఏప్రిల్ 27వ తేదీ శనివారం సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలపై బీజేపీ దాడి చేస్తోందని చెప్పారు. కార్పొరేట్ పెట్టుబడిదారులతో మోదీ దోస్తీ కట్టాడని.. కార్పొరేట్ శక్తుల ముందు మనల్నీ కట్టుబానిసలుగా చేసే కుట్ర జరుగుతుందని సీఎం అన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి పాయింట్స్**

- ⇨ మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నాడు.
- ⇨ అక్రమంగా 400 సీట్లు గెలవాలని బీజేపీ కుట్ర చేస్తోంది.
- ⇨ దేశ మూలవాసులైన ఎస్సీ, ఎస్టీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తోంది
- ⇨ రిజర్వేషన్లు రద్దు చేయబోమని మోదీ ఎందుకు ప్రకటించడంలేదు
- ⇨ ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి.
- ⇨ మండల కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేశాయి
- ⇨ మండలి కమిషన్ సిఫార్సు మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు.
- ⇨ వీపీ సింగ్ ప్రభుత్వ హయాంలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారు.
- ⇨ వందేళ్లలో రిజర్వేషన్లు ఎత్తివేయాలనే లక్ష్యం ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా పెట్టుకుంది
- ⇨ దమాషా జనాభా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ⇨ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడుతాం
- ⇨ బీసీ జనాభాను లెక్కించడం చారిత్రాత్మకం
- ⇨ 27శాతం కంటే ఎక్కువ బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే.. బీసీ కులగణన చేపట్టాలి
- ⇨ బీసీల డిమాండ్ల ప్రకారం జనగణన చేస్తాం.. బీసీ రిజర్వేషన్లు పెంచుతాం
- ⇨ రిజర్వేషన్లు రద్దు కాకూడదంటే.. కాంగ్రెస్ గెలవాల్సిందే
- ⇨ రాజ్యాంగం రద్దు చేయాలని ఆనాడు కేసీఆర్ ప్రకటించలేదా?

వివరాలు 2లో..

## కాళేశ్వరం ఎంక్వైరీకి కేసీఆర్ ను
# పిలిస్తే తప్పులేదు

- ప్రధాని చెప్తే నమ్మి నోట్ల రద్దుకు సహకరించాం తర్వాత చెంపలేసుకున్నం
- కడియం వరంగల్ ప్రజలకు ద్రోహం చేశారు
- మా పార్టీ నుంచి పోయినోళ్లను తిరిగి రానివ్వం
- ఈటలను మల్లారెడ్డి మునగచెట్టు ఎక్కించిండు
- 8 నుంచి 9 ఎంపీ సీట్లు గెలుస్తమనుకుంటున్న
- ఏపీలో మళ్లీ జగన్ కే అధికారం
- లోక్ సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చాలా మార్పులు
- మీడియాతో చిట్ చాట్ లో కేటీఆర్



సీకే న్యూస్ హైదరాబాద్ : కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని

వివరాలు 2లో..

## తెలంగాణలో చిత్రవిచిత్ర సంఘటనలు జరుగుతున్నయ్...



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయని మాజీ సీఎం కేసీఆర్? ట్వీట్ ?చేశారు. 'నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయింది. ప్రతి రోజూ సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నరు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు

వివరాలు 2లో..

## బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుంది

**'అంకుల్' అంటూ ప్రధాని మోదీపై ప్రియాంకగాంధీ తీవ్ర విమర్శలు**



- కాంగ్రెస్ వస్తే మీ నగలు, మంగళసూత్రం దొంగిలించి ఇతరులకు ఇస్తారని కూడా చెప్పే అవకాశముందని ఆగ్రహం
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపిన మోదీ పేదరికాన్ని ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రశ్న

వివరాలు 2లో..

## ఏపీలో ముగిసిన నామినేషన్ల
# పరిశీలన ప్రక్రియ

వివరాలు 2లో..



- ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు
- ఏప్రిల్ 25తో ముగిసిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ
- తాజాగా నామినేషన్ల పరిశీలన కూడా పూర్తి
- ఎల్లుండి వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం
- ఆ తర్వాత తుది అభ్యర్థుల జాబితా విడుదల

## హామీలు అమలు చేసినట్లు నిరూపించండి..
# పోటీ నుంచి తప్పుకుంటా



- కాంగ్రెస్ నేతలకు బీజేపీ నేత బండి సంజయ్ సవాల్
- సోమవారంలోగా హామీలు అమలు చేసినట్లు నిరూపించాలని డిమాండ్
- అలా నిరూపిస్తే ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ ను ఉపసంహరించుకుంటానని వెల్లడి
- నిరూపించలేకపోతే పోటీ నుంచి తప్పుకుంటారా? అంటూ సవాల్

వివరాలు 2లో..

## అధికారం ఉంటేనే ఉత్సవాలు ..
## వెలవెలబోయిన బీఆర్ఎస్ 24వ ఆవిర్భావం



సీకే న్యూస్ హైదరాబాద్ : అధికారం ఉంటేనే ఉత్సవాలు.. పండుగలు. ఇది ఈరోజు జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో మరోమారు రుజువైంది. గతేడాది ఏప్రిల్ 27న తెలంగాణ భవన్ గులాబీ జెండాలతో కళకళలాడింది. తెలంగాణ భవన్ ప్రాంగణంలో పార్కింగ్ కు జాగా దొరకడం కష్టమైంది. నగరంలోని ప్రధాన కూడళ్లన్నీ గులాబీమయమ్యాయి. మెట్రె పిల్లర్లన్నీ.. తెలంగాణ ఆచరిస్తున్నది. . దేశం అనుసరిస్తున్నది అంటూ సర్కారు పథకాల వివరించే ఫ్లెక్సీలతో నిండిపోయాయి.ం ఊరూరా బైక్ ర్యాలీలు, జెండా విష్కరణతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం కనిపించింది. గులాబీ లీడర్లు రక్తదాన శిబిరాలు చేశారు. ఆస్పత్రుల్లో పండ్ల పంపిణీ జరిగింది. ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలను గులాబీ దండలతో ముంచెత్తారు. ఆదిలాబాద్

వివరాలు 2లో..

## అది మేనిఫెస్టో కాదు...
## జగన్ రాజీనామా లేఖలా ఉంది

- వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసిన సీఎం జగన్
- జగన్ ఎన్నికలకు ముందు రాజీనామా చేసినట్టుగా ఉందన్న లోకేశ్
- జగన్ అస్త్రసన్యాసం చేసినట్టు మేనిఫెస్టో చెబుతోందని వెల్లడి




వివరాలు 2లో..

## టూరిజం మంత్రి ఎవరు... రోజా అట కదా!

- అరకులో కాంగ్రెస్ న్యాయ యాత్ర
- ఆదివాసీల కోసం వైఎస్సార్ ఎన్నో పనులు చేశారన్న షర్మిల
- ఇప్పుడు వారిని పట్టించుకునే వారే లేరని ఆరోపణ
- రోజా మాత్రం జబర్దస్త్ గా ఉన్నారని వ్యంగ్యం



వివరాలు 2లో..

## కన్నబాబు... ఏం బతుకు నీది...
## చిరంజీవిని ఆ నీచుడు అవమానిస్తుంటే సిగ్గనిపించలేదా?



- కాకినాడ రూరల్ లో వారాహి విజయభేరి సభ
- కురసాల కన్నబాబుపై నిప్పులు చెరిగిన పవన్ కల్యాణ్
- చిరంజీవి పడేసిన భిక్షతో నాయకుడివి అయ్యావంటూ తీవ్ర వ్యాఖ్యలు

కాకినాడ రూరల్ వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబును టార్గెట్ చేశారు. ప్రజల కోసం బతకాలి అనే ఒక స్ఫూర్తి తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చిందని, కానీ తమ వద్ద డొక్కు స్కూటర్ పై తిరిగే కన్నబాబు ఇవాళ పెద్ద నాయకుడు అయిపోయాడని మండిపడ్డారు. తాను మాత్రం ఆశయం కోసం నిలబడి దశాబ్దకాలంగా నలిగిపోయానని,

వివరాలు 2లో..

## నేటి నుంచి సీఎం వైయస్ జగన్ ఎన్నికల ప్రచారం



సీకే న్యూస్ హైదరాబాద్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రేపటి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు షెడ్యూల్‌ను వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం విడుదల చేశారు. సీఎం వైయస్ జగన్ ఈ నెల 28 వ తేదీన ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం జిల్లా తాడిపత్రిలో ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటలకు తాడిపత్రి లో వైయస్ఆర్ సర్కిల్ లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి పార్లమెంట్ పరిధిలో వెంకటగిరి లో త్రిభువని సర్కిల్ లో జరిగే సభ లో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ని కందుకూరులో కె ఎం సి సర్కిల్ లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు.

# కాళేశ్వరం ఎంక్వైరీకి కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదు

- మొదటి పేజి తరువాయి

అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉద్దెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 8 నుంచి 9 సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొంచం గట్టిగా ప్రయత్నిస్తే 12 సీట్లు గెలుస్తామని కేటీఆర్ చెప్పారు. ఓట్లు వేయకుంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తేస్తానని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి చాలా తెలివైనోడని, కావాలనే ఈటలను మునగ చెట్టు ఎక్కించారని అన్నారు.
ఈటల రాజేందర్ ను ఇప్పటి వరకు రెండు సార్లు ఓడించామని, మూడో సారి కూడా ఓడిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఓడిపోతున్నామని అర్థమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర పథకాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ లీడర్ల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వాళ్లు మళ్లీ వస్తామన్నా తమ పార్టీలోకి రానివ్వబోమని చెప్పారు. ఏపీలో తమకున్న సమాచారం మేరకు వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతున్నదని అన్నారు. హరీశ్ రావు రాజీనామా సవాల్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఒట్లు ప్రమాణాలు కాదని సవాల్ ను స్వీకరించాలని అన్నారు.

## మా మేనిఫెస్టోను చంద్రబాబు కాపీ కొట్టారు

వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ పార్టీ అధినేత, సీఎం జగన్ ఈరోజు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... 2014లో మేనిఫెస్టో పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. 2019 అధికారంలోకి వచ్చిన జగన్ మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటినీ అమలు చేసి చూపించారని అన్నారు. కరోనా సంక్షోభ సమయంలో కూడా హామీల అమలును కొనసాగించారని కొనియాడారు. ఇప్పుడు మరోసారి కూటమిగా జతకట్టి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నారని పేర్ని నాని విమర్శించారు. 2019 వైసీపీ మేనిఫెస్టోలో ఉన్న అంశాలనే కాపీకొట్టి... సూపర్ 6, సూపర్ 10 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2019 మాదిరే ఇప్పుడు కూడా మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటామని, అన్ని హామీలను నెరవేరుస్తామని చెప్పారు. నవరత్నాలు పేరుతో తొమ్మిది సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జగన్... ఈసారి కూడా అదే అజెండాతో ముందుకు వెళ్తున్నారని అన్నారు.

## బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుంది

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీ అంకుల్ అంటూ చురక అంటించారు. శనివారం గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మీ నగలు, మంగళసూత్రం దొంగిలించి వేరొకరికి ఇస్తారని మోదీ అంకుల్ ఎప్పుడో ఒకప్పుడు చెప్పే అవకాశముందని ఎద్దేవా చేశారు. ప్రధాని హెూదాలో మోదీ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొందని రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఇటీవల ఆరోపించారు. ఈ వ్యాఖ్యలకు ప్రియాంక గాంధీ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో కీలక మార్పులు చేస్తామని స్వయంగా బీజేపీ నేతలే మీడియాకు చెప్తున్నారని ఆమె గుర్తు చేశారు. దేశంలో నెలకొన్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరల పెరుగుదలకు మోదీ పాలనా వైఫల్యమే కారణమన్నారు.
బీజేపీ నేతలు... మోదీని శక్తిమంతుడని పొగుడుతున్నారని, ఆయన చిటికె వేస్తే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందని అంటున్నారని... అలాంటప్పుడు ఆయన మన దేశ పేదరికాన్ని ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల ఉన్నందువల్లే మోదీ సిలిండర్ల ధరలను తగ్గించారని, అంతేకానీ ప్రజలపై సానుభూతి లేదన్నారు.

## హరీశ్ రావు బీఆర్ఎస్‌లో ఏక్‌నాథ్ షిండే కావడం ఖాయం

:బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడితే దిగిపో... రాజీనామా అని మాట్లాడుతున్నారని... బీఆర్ఎస్ పార్టీలో ఆయన మరో ఏక్ నాథ్ షిండే కావడం ఖాయమని మంత్రి సీతక్క విమర్శించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... హరీశ్ రావుకు పదవీ కాంక్ష అంటే ఏమిటో తెలిసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలను నీళ్లలో పోసింది సరిపోలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ... గ్యారెంటీ అంటేనే కాంగ్రెస్ అన్నారు. రుణమాఫీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ప్రజల సంక్షేమం కోరేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తున్నారన్నారు. కానీ భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసి మరీ అయోధ్యలో రామాలయం నిర్మించారన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా సమయాల్లో బయటకు రాడన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోరని విమర్శించారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

## హామీలు అమలు చేసినట్లు నిరూపించండి.. పోటీ నుంచి తప్పుకుంటా

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిందని బీజేపీ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ తమ మేనిఫెస్టోను ఖురాన్, బైబిల్, భగవద్గీతగా చెప్పుకుందని మండిపడ్డారు. శనివారం కరీంనగర్ లో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.'కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఖాతాలో రూ. 2,500 జమ చేసినట్లు నిరూపించాలి. ఆసరా పెన్షన్లను రూ. 4 వేలకు పెంచినట్లు నిరూపించాలి. విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చామని నిరూపించాలి. గ్యారంటీలను అమలు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటా. సోమవారంలోగా నిరూపిస్తే నా నామినేషన్ ను ఉపసంహరించుకోవడానికి నేను సిద్ధం. కాంగ్రెస్ నేతలు ఈ హామీలను అమలు చేసినట్లు నిరూపించలేకపోతే పోటీ నుంచి తప్పుకుంటారా' అని బండి సంజయ్ సవాల్ విసిరారు. హామీలు నిలబెట్టుకోనందుకే బీఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో చిత్రవిచిత్ర సంఘటనలు జరుగుతున్నయ్...

- మొదటి పేజి తరువాయి

కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి' అని కేసీఆర్ ట్విట్టర్?లో పేర్కొన్నారు.

## వైయస్ఆర్‌సీపీ 2024 మేనిఫెస్టో విడుదల

**తొమ్మిది ప్రధాన హామీలు..**

పెన్షన్ రూ.3,500 (రెండు విడతల్లో) పెంపు
వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న మొత్తాన్ని 8 విడతల్లో రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలకు పెంపు
అమ్మ ఒడి పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని 2 వేలు పెంచి రూ. 17 వేలు అందజేస్తామని హామీ
వైస్సార్ రైతు భరోసా రూ.16 వేలు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు
వైఎస్సార్ కాపు నేస్తం లబ్దిదారులకు ఇప్పుడిస్తున్న రూ.60 వేలను నాలుగు విడతల్లో రూ.1.20 లక్షలకు పెంచుతామని వెల్లడి
ఈబీసీ నేస్తం కింద ఇప్పుడిస్తున్న రూ. 45 వేల మొత్తాన్ని రూ.1.05 వేలకు పెంపు (నాలుగు దఫాల్లో)
వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం.. అర్హులైన పేదవాళ్లకు ఇళ్లు
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా, విద్యాకానుక పథకాల కొనసాగింపు
లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు.. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా

## అధికారం ఉంటేనే ఉత్సవాలు .. వెలవెలబోయిన బీఆర్ఎస్ 24వ ఆవిర్భావం

- మొదటి పేజి తరువాయి

జిల్లా ముఖ్రా (కే)లో ఏకంగా ఒక రోజు ముందే ఉత్సవాలు ప్రారంభించి ఎడ్లబండిపై కేసీఆర్ చిత్రపటాన్ని ఉంచి పాలాభిషేకం చేసి ఏకంగా ఊరూరా ఊరేగించారు.

**నామమాత్రంగా**

అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ 24వ వార్షికోత్సవం సాదా సీదాగా సాగింది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ జెండావిష్కరణకు రాలేదు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రమే తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. చాలా తక్కువ సంఖ్యలో లీడర్లు హాజరయ్యారు. గులాబీ జెండా ఆవిష్కరించిన కేటీఆర్ పిడికెడు మందితోనే కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం మీడియాతో చిట్ చాట్ చేశారు. తెలంగాణ భవన్ వద్ద కార్ల సందడి లేదు.. సిటీలో గులాబీ జెండాలు ఎగురలేదు. మెట్రో పిల్లర్లకు పార్టీ ఫ్లెక్సీలు కనిపించలేదు. కనీసం తెలంగాణ భవన్ వద్ద కూడా పండుగ వాతావరణమే కనిపించపోవడం గమనార్హం.

**2023 ఏప్రిల్ 27**

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధినేత కేసీఆర్ గులాబీ జెండాను ఆవిష్కరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీబీ, జెడ్పీ, డీసీఎంఎస్ చైర్మన్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముఖ్యనాయకులు కలిపి మొత్తం 279 మంది ప్రతినిధులతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్టీ సెక్రటరీ జనరల్ కేకే వెన్నంటి ఉన్నారు.

2024 ఏప్రిల్ 27

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పరిమిత సంఖ్యలో నాయకులే వచ్చారు. తెలంగాణ భవన్ వద్ద కార్ల హడావుడి లేదు. ఆ దారిలో ఫ్లెక్సీలు కూడా లేవు. జెండా విష్కరణ తర్వాత కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేసి ఇంటికి వెళ్లారు.

## కన్నబాబు... ఏం బతుకు నీది... చిరంజీవిని ఆ నీచుడు అవమానిస్తుంటే సిగ్గనిపించలేదా?

- మొదటి పేజి తరువాయి

అందరితోనూ మాటలు అనిపించుకున్నానని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి వల్ల కురసాల కన్నబాబు రాజకీయ నేత అయ్యాడని తెలిపారు. చిరంజీవి పడేసిన భిక్షతో ఇవాళ వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాడు చిరంజీవిని జగన్ అవమానించారని, వాస్తవానికి అది నిర్మాతలకు సంబంధించిన విషయం అని, అయినా చిరంజీవి ముందుకొచ్చారని పవన్ పేర్కొన్నారు. "నాడు చిరంజీవిని, మహేశ్ బాబును, ప్రభాస్ ను జగన్ అహంకారంతో పిలిపించారు. వారిని కూర్చోబెట్టి, మీరు నన్ను బతిమాలండి అని చెప్పి దాన్ని వీడియో తీశారు. ఆ వీడియోను బయటికి పంపించారు. కన్నబాబును ఒకటే అడుగుతున్నా... సిగ్గుందా కన్నబాబూ నీకు? ఏం బతుకు నీది? ఆ నీచుడు చిరంజీవిని అవమానిస్తుంటే సిగ్గుగా అనిపించలేదా నీకు? చిరంజీవి పెట్టిన రాజకీయ భిక్ష వల్లే కదా నువ్వు రాజకీయ నేత అయింది" అంటూ పవన్ కల్యాణ్ నిప్పులు చెరిగారు.

## మోదీ మళ్లీ గెలిస్తే.. రిజర్వేషన్లు రద్దు

- మొదటి పేజి తరువాయి

- కేసీఆర్ ఎవరి భావాజాలం కోసం పనిచేస్తున్నారు.
- రిజర్వేషన్ల రద్దుపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో చెప్పాలి
- రాజ్యాంగం రద్దు చేస్తామంటున్న మోదీపై కేసీఆర్ పోరాటం ఏది?
- మల్కాజ్ గిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల గెలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చెబుతున్నాడు
- మల్లారెడ్డిపై బీఆర్ఎస్ ఎందుకు చర్యలు తీసుకుంటలేదు
- ఈ ఒక్కడి చాలదా.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చెప్పడానికి
- అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ టీవీల ముందుకూర్చుని నీతులు చెప్తున్నాడు
- పంద్రాగస్టు లోపు రైతురుణ మాఫీ చేస్తాం
- ఓడినా కేసీఆర్ లో ఇంకా అహంకారం తగ్గలేదు.
- మానసికంగా కేసీఆర్ కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- 5 పార్లమెంట్ నియోజకవర్గాలను బీఆర్ఎస్, బీజేపీకి తాకట్టు పెట్టింది.

## అది మేనిఫెస్టో కాదు... జగన్ రాజీనామా లేఖలా ఉంది

ఏపీ సీఎం జగన్ ఇవాళ వైసీపీ మేనిఫెస్టో ప్రకటించడం తెలిసిందే. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఈరోజు జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో చూశాక... ఎన్నికలకు ముందే ఆయన రాజీనామా లేఖలా అనిపించిందని ఎద్దేవా చేశారు.

మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి రచ్చబండ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ... రూ.200 రూపాయల పెన్షన్ ను రూ.2 వేలు చేసింది చంద్రబాబునాయుడు అని వెల్లడించారు. జగనర్ అయిదేళ్లలో రూ.500 పెంచుతానని మేనిఫెస్టోలో ప్రకటించడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనం అని విమర్శించారు. ఎన్నికలకు ముందే జగన్ అస్త్ర సన్యాసం చేసినట్లు వైసీపీ మేనిఫెస్టో స్పష్టం చేస్తోందని అన్నారు.
"రాబోయే ఎన్నికల్లో వచ్చేది కూటమి ప్రభుత్వమే... అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతాం. పెన్షన్ సొమ్మును వాలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్లకు వెళ్లి అందించే బాధ్యత నాది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

## నేటి నుంచి సీఎం వైయస్ జగన్ ఎన్నికల ప్రచారం

- మొదటి పేజి తరువాయి

జిల్లా తాడిపత్రిలో ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటలకు తాడిపత్రి లో వైయస్ఆర్ సర్కిల్ లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి పార్లమెంట్ పరిధిలో వెంకటగిరి లో త్రిభువని సర్కిల్ లో జరిగే సభ లో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ని కందుకూరులో కె ఎం సి సర్కిల్ లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు.

## టూరిజం మంత్రి ఎవరు... రోజా అట కదా!

ఏపీ న్యాయ యాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు 19వ రోజు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. అరకులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల ప్రసంగిస్తూ, నాడు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదివాసీల అభివృద్ధికి ఎన్నో పనులు చేపట్టారని, కార్పొరేషన్ లోన్లు ఇచ్చారని, స్వయం ఉపాధి కల్పించారని, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఉండేవని వివరించారు. కానీ ఇప్పుడు ఆదివాసీల గురించి పట్టించుకునే నాయకుడే లేదని అన్నారు.
రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఇప్పుడు జగన్ ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నారు, వీళ్లిద్దరి పాలనలో అరకులో ఏం కొంచెమైనా అభివృద్ధి జరిగిందా? అని షర్మిల ప్రశ్నించారు.
"జగన్ రూ.600 కోట్లలో టూరిజం డెవలప్ మెంట్ చేస్తానన్నారట కదా! రూ.600 కోట్లలో ఒక కోటి అయినా వచ్చిందా? టూరిజం డెవలప్ మెంట్ మినిస్టర్ ఎవరు?... రోజా అట కదా...! జబర్దస్త్ రోజా... ఆమె మాత్రం జబర్దస్త్ గా ఉండాలి... అరకు ఏమైనా ఫర్వాలేదు... ఆమె ఒక్కసారి కూడా ఇక్కడికి రాలేదట కదా! ఒక్క రూపాయి ఇచ్చిందీ లేదట... మరి ఎందుకన్నా వీళ్లకు ఓటేయాలి? అరకులో పర్యాటకం అభివృద్ధి జరిగుంటే ఎన్ని ఉద్యోగాలు వచ్చేవి, ఎన్ని అవకాశాలు ఏర్పడేవి! బీజేపీ వాళ్లు ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ తెస్తాం అన్నారు... తెచ్చారా? ఇక్కడ మెడికల్ కాలేజీ అన్నారు... అదీ రాలేదు, ఇంజినీరింగ్ కాలేజీ కూడా రాలేదు... ఏ ఒక్కటీ రాలేదు" అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.

## ఏపీలో ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ

ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా, ఏప్రిల్ 25తో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. తాజాగా నామినేషనంల్ల పరిశీలన ప్రక్రియ కూడా పూర్తయింది. రాష్ట్రంలోని 25 లోక్ సభ స్థానాలకు 686 నామినేషన్లు రాగా, వాటిలో 503 నామినేషన్లకు ఆమోదం లభించింది. 183 నామినేష్లను తిరస్కరించారు. అత్యధికంగా గుంటూరు పార్లమెంటు స్థానానికి 47 నామినేషన్లు వచ్చాయి. అత్యల్పంగా శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి 16 నామినేషన్లు దాఖలయ్యాయి.
అటు, 175 అసెంబ్లీ స్థానాలకు 3,644 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో 2,705 నామినేషన్లకు ఆమోదం లభించింది. 939 నామినేష్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ స్థానానికి 52 నామినేషన్లు వచ్చాయి. అత్యల్పంగా చోడవరం అసెంబ్లీ స్థానానికి 8 నామినేషన్లు దాఖలయ్యాయి.
కాగా, ఈ నెల 29 వరకు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక... తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు.

# బిజెపి కూటమి అభ్యర్థులను ఓడించండి :సిపిఐ (ఎం ఎల్)




**ఏప్రిల్ 27 సికె న్యూస్ గుంతకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)**
ఎన్నికలలో బిజెపి కూటమి అభ్యర్థులను ఓడించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కార్యదర్శి సురేష్ ప్రజలను కోరారు ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కష్టజీవుల సొమ్మును కార్పొరేటర్లకు దోచిపెడుతుందన్నారు .ఈ విధంగా కార్మిక, కర్షకుల హక్కులు కాళ్లు రాస్తుందని తెలిపారు .గతంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వెల్లడించారు.

## మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి
- తెల్లవారుజామునుంచే పటేల్ స్టేడియం లో వాకర్లతో కలిసి ప్రచారం షురూ..



**ఖమ్మం సికె న్యూస్ :** అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాం రెడ్డి.
సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను అభినందించిన మంత్రి తుమ్మల

- ఏజెన్సీలో ఉత్తమ విద్యను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్.
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కితాబ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం విద్యార్థులు ఇంటర్ పరీక్షలలో 467 అత్యధిక మార్కులు సాధించడమే కాక 49 మంది విద్యార్థులు 400 మార్కులు దాటి విద్యా ప్రపంచంలోనే సరికొత్త రికార్డు నెలకొల్పారని కొనియాడారు. ఉన్నతమైన ఆశయాలతో కీర్తిశేషులు మాగంటి సూర్యం ఏజెన్సీ ప్రాంతంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను నెలకొల్పారని సూర్యం తదనంతరం ఆయన కుమారులు కూడా మాగంటి ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రంలోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను అగ్రస్థానంలో నిలుపుతున్నారని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాలతో పాటు జేఈఈ పరీక్షలలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించి కార్పొరేట్ విద్యా సంస్థల తో పోటీపడి నిలిచారని గుర్తు చేశారు. ఇంటర్ విద్యతోపాటు పదో తరగతి పరీక్ష ఫలితాలలో కూడా గత 20 సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలే అగ్రస్థానం నిలవటం భద్రాచలం ఏజెన్సీకి గర్వకారణమని తుమ్మల కితాబ్ ఇచ్చారు. ఉన్నత ఆశయాలతో ఏజెన్సీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తయారు చేస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులను మంత్రి తుమ్మల ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు ఉపాధ్యాయులు బషీర్ తో పాటు ర్యాంకులు సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధిహామీ కూలీలకు రోజు కు 750 రూ" ఇవ్వాలి.

- ఏ పీ ఓ లను పెర్మనెంట్ చేయాలని.
- ఏఐకేఎంఎస్- న్యూ డెమోక్రసీ డిమాండ్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**ఉపాధిహామీ కూలీలకు రోజుకు750 రూపాయలు ఇవ్వాలని తట్టలు పారలు గడ్డపారలు మెడికల్ కిట్టు టెంట్, మంచినీరు సౌకర్యం,కల్పించాలని దూర ప్రాంతంలో నుండి పనికి వచ్చినప్పుడు రవాణా చార్జీలు లు ఏర్పాటు చెయ్యాలని పెండింగ్లో ఉన్న వేతనాలను కూడా వెంటనే చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం చర్ల మండలం త్యాగడ గ్రామ పంచాయతీలో జంగాలపల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలతో గ్రూప్ మీటింగ్లో ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ .
ఉపాధి హామీ కూలీలకు వారానికి ఒకసారి స్లిప్పుల రూపంలో వేతనాలు చెల్లించాలని అలవెన్సును పునరుద్ధరించాలని, సంవత్సరానికి200 రోజులు పని కల్పించాలని, ఫోటో సిస్టం రద్దు చేయాలని, ఎన్ఎంఎంఎస్ ల నుండి ఏపీఓల వరకు సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని వారానికి వేతనాలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న వేతనాలు కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొలతల తో సంబంధం లేకుండా ప్రతి మనిషికి రోజుకి 750 రూపాయల చొప్పున వేతనం ఇవ్వాలని, చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉండి ఉపాధి హామీ కూలీలు మేట్ లాగా జాయిన్ అయిన వారిని యధావిధిగా కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు రాజు వీరన్న చందు సమ్మక్క వరలక్ష్మి రాణి కుమారి రుక్మిణి దేవి మల్లన్న లక్ష్మి సత్యనారాయణ నందిని తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డబిఆర్ఎస్ అడ్డ



**చేగుంట ఏప్రిల్ 27 ( సి కె న్యూస్ )**మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి విజయం ఎవరు ఆపలేరు
మెదక్ గడ్డ టిఆర్ఎస్ అడ్డ మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో జయభేరి మ్రోగించడానికి టిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు గందరగోళంలో ఉన్నాయి ఏ ఒక్కటి కూడా 100% సక్సెస్ఫుల్గా పూర్తికాలేనిగా క్రమంలో కాంగ్రెస్ పార్టీని వదిలి మళ్లీ సారె రావాలి సారె కావాలి అంటున్న తెలంగాణ ప్రజలు
మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో వెంకటరామిరెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరు దుబ్బాక నియోజకవర్గం లో%దీభూ% అభ్యర్థి రఘున%ా%దన్ రావు గారు నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిలో ఉండి కార్యకర్తలకు అందుబాటులో లేకుండా ఉండి ఈరోజు మెదక్ పార్లమెంటులో మాయమాటలతో మళ్ళీ మన ముందుకు వస్తున్నాడు
దుబ్బాక నియోజకవర్గం లో చల్లని ఓటు పార్లమెంటులో ఎలా చెల్లుతుంది అంటున్న ప్రజలు.
హామీలు ఎక్కువ అమలు తక్కువ ఈ కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దు అంటూ కాంగ్రెస్ బాయ్ బాయ్ అంటున్న మెదక్ పార్లమెంట్ ప్రజలు..
ఒక్క రూపాయికి ఫంక్షన్ హాల్ 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసిన వెంకట్రామిరెడ్డి వైపే మా ఓటు అంటున్న యావత్ పార్లమెంట్ సభ్యులు
మీ ఊరడి యాదగిరి యాదవ్ సోషల్ మీడియా

## పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమీక్ష సమావేశం

- ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంటు ఇంచార్జ్ సంపత్ కుమార్
- టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వద్దురా రామ అంటే వస్తాంరా రామ అంటున్నారు
- టిఆర్ఎస్ ది దిక్కులేని పరిస్థితి
- షాద్ నగర్ నియోజకవర్గం నుండి వంశీ చందర్ రెడ్డికి 30 వేల మెజార్టీ కాయం
- మీడియాతో మాట్లాడిన మహబూబ్ నగర్ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం: ఏప్రిల్ 27( సి కె న్యూస్ )**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ 13న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సంపత్ కుమార్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమీక్ష సమవేశం జరిగింది. మహబూబ్ నగర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ..ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో వంశీ చందర్ రెడ్డి గెలుస్తారని తెలిపారు.షాద్ నగర్ ప్రజలు భారీ మెజారిటీ ఇస్తారని అన్నారు .ఈనెల 29 తేదీ ఉదయం ఏడు గంటలకు శ్రీ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు కాంగ్రెస్ అమలుచేసే 6 గ్యారెంటీ పథకాల గురించి కరపత్రాలతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామని తెలిపారు . ఎమ్మెల్యే ఎన్నికల్లో చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో వీర్లపల్లి శంకర్ ఎలా అయితే గెలిచాడో అలాగే మా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుస్తాడని తెలిపారు.టిఆర్ఎస్ దిక్కులేని పరిస్థితిలో ఉంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వద్దురా రామ అంటే వస్తాం రా రామ అంటున్నారు.ఇక బిజెపి గురించి చూస్తే దేవుళ్ళని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు.టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటే అన్నారు, ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంలో షాద్ నగర్ లో ఉండే కాంగ్రెస్ నాయకుల చేతిలో ఎలాంటి వస్త్రాలు లేనప్పటికీ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలిచి చూపించారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాకు ఎన్నో బ్రహ్మస్త్రాలు ఉన్నాయని అన్నారు ఈ ఎన్నికల్లో 30 వేల మెజారిటీతో వంశీచందర్ రెడ్డి గెలవబోతున్నాడని తెలిపారు.మా కార్యకర్తలు ఎల్లవేళలా కష్టపడి గడపగడపకు కాంగ్రెస్ అమలు చేసే పథకాల గురించి వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,బెంది తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కొంకల చెన్నయ్య, శీను నాయక్, బాబర్ అలీ ఖాన్, అందే మోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎల్లామోని యాదయ్య, రఘు, బాలరాజ్ గౌడ్, శివశంకర్ గౌడ్, దామోదర్ రెడ్డి, మమ్మద్ ఇబ్రహీం, ఖదీర్ మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## "దుగ్గెంపూడి వారి రిసెప్షన్" వేడుకలో పాల్గొన్న డీసీసీ పొదేం,విజయ్ గాంధీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి కూతురి వివాహ రిసెప్షన్ వేడుక నేడు సారపాక- రాజీవనగర్ నందు వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో.... వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పెద్దలు
పొదేం వీరయ్య నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు%ఉ%మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.
ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కమిటీ అధ్యక్షులు పిరినాకి నవీన్ -బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు -చల్లా వెంకటనారాయణ -బొనగిరి శివ -సత్యనారాయణ మండల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు- నాయకులు-కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బైక్ పై నుండి కింది పడి మహిళా మృతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 27:**బైక్ పై నుండి మహిళ కింది పడి చనిపోయిందని సమాచారం వివరాలకు వెళితే మఠంపల్లి మండలం తుమ్మల తండా గ్రామానికి చెందిన గుగులోతూ కళావతి మఠంపల్లి నుండి హుజూర్ నగర్ కు బైక్ పై వెళుతుండగా ఎర్రగట్టు వద్దకు రాగా ఎదురుగా కుక్క అడ్డం వచ్చిందని దానిని తప్పించే ప్రయత్నంలో ఇద్దరు క్రింద పడ్డారని వెనుక కూర్చున్న కళావతి తలకు బలమైన గాయం కారణంగా ముక్కు చెవుల నుండి రక్తం రావడంతో అక్కడే చనిపోయిందని బైకు తొలుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పోరిక బలరాం నాయక్ గెలుపుతోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి.

- పోరిక బలరాం నాయక్ ని గెలిపిదాం భద్రాచల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం....
- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి బాటలో నడుస్తుందని ప్రజలకు వివరిస్తూ మాజీ గ్రంథాలను చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో భద్రాచల పట్టణంలో ఉమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.
భద్రాచలం పట్టణంలోని ఇందిరా మార్కెట్ నందు చిరు వ్యాపారస్తులకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే చిరు వ్యాపారస్తులకు జరిగే మేలును గురించి వివరిస్తూ,ముఖ్యంగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, భద్రాచల రామాలయ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, మెలిన ఐదు మండలాలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచల ని అభివృద్ధి బాటలో నడిపేందుకు మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరుక బలరాం నాయక్ ని గెలిపించుకుంటే సాధ్యమవుతుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.
ఈ ప్రచార కార్యక్రమం లోఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నేం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, పద్మప్రియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి..

- కాంగ్రెస్ పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల
- పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని, పీసీసీ పరిశీలకులు



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన

ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి కట్ట వెంకటేష్ గౌడ్ సోదరులు
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన "ఎమ్మెల్యే శంకర్"




**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : ఏప్రిల్ 27( సి.కె న్యూస్ )** బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కట్ట వెంకటేష్ గౌడ్ ఏట్టకేలకు మళ్లీ సొంత పార్టీలోకి వచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కట్ట వెంకటేష్ గౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడుగా, ఎంపీటీసీగా కూడా పనిచేశారు. కట్ట వెంకటేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వంకు చాలా సన్నిహితంగా ఉంటారు. ఎట్టకేలకు తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. కట్ట వెంకటేష్ గౌడ్ సోదరుడు శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్ తదితర సోదరులు కూడా పార్టీలో చేరారు. గ్రామం నుండి రేపు పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అగ్గనూరు బస్వమప్ప, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# భద్రాచలం సి ఎస్ ఐ క్రైస్ట్ చర్చిలో ఆహ్లాదకరంగా విరామ బైబిల్ తరగతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,** వేసవీకల సెలవుల్లో పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా డోర్నకల్ వారి ఆధ్వర్యంలో విరామ బైబిల్ తరగతులను పది రోజులు పాటు సిఎస్ఐ చర్చిలో నిర్వహిస్తున్నారు.

ఈ విరామ బైబిల్ తరగతులను సిఎస్ఐ దుమ్ముగూడెం గ్రూప్ చైర్మన్, సిఎస్ఐ క్రైస్ట్ చర్చ్ భద్రాచలం ఫాస్ట్రేట్ చైర్మన్ రె. రమేష్ అయ్యగారు, గ్రూప్ సెక్రటరీ కె శాంత కుమార్ గారు,ఫాస్ట్రేట్ సెక్రటరీ జి.స విజయ్ రాజ్ వారు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు.

ఈ విరామ బైబిల్ తరగతుల్లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి 10:30 గంటల వరకు తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ తరగతులలో పిల్లలకు దేవుని గురించి, బైబిల్ వాక్యాలను నేర్పిస్తూ, ప్రతిరోజు అల్పాహారం, ఐస్ క్రీమ్స్ మరియు స్నాక్స్ ను వారికి ఇస్తూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చి కమిటీ వారు ఈ తరగతులను నిర్వహిస్తున్నారు.

# ఇది ఆర్ ఆర్ ఆర్ చాయ్..ఎంతో స్పెషలోయ్..



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** సీపీ ఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి (ఆర్ ఆర్ ఆర్ )శనివారం ఉదయం ప్రచారం లో భాగంగా.. ఇలా ఓ హెూటల్ లో చాయ్ కాచారు. నగరంలోని టీ డీ పీ కార్యాలయం ఎదుట ఉన్న హెూటల్ కి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ కుమారి, మువ్వా విజయ్ బాబు, ముద్దిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తదితరులతో కలిసి వెళ్లారు. అక్కడ..వంట శాల వద్ద గరిట చేతబట్టి సలసలా.. మరుగుతున్న టీ ని చక్కగా కలిపేసి ఆపై ఎంచక్కా..గ్లాస్ లోకి పోసి అందించారు. ఇలా అందరితో మమేకమవుతూ..రఘురాం రెడ్డి తన ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. అక్కడే అల్పాహారం గావించి తనదైన శైలిలో ఆకట్టుకున్నారు.

# ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కారించాలి.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బుర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నాగిని ప్రోల్ రెడ్డిపాలెం శనివారం పని ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు బత్తుల మాట్లాడుతూ సరైన వేతనం ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని పథకానికి 3 లక్షల కోట్ల కేటాయించాలని రోజు కులీ రూ 600 ఇవ్వాలని

సంవత్సరం లో200 రోజు పని కల్పించాలని కొలతలు లేకుండా వేతనాలు ఇవ్వాలని ఎర్రటి ఎండలో కాలుతున్న మంచినీరు తాగుతూ పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు 100 నుండి 150 వరకే పడుతున్నాయని పెరుగుతున్న ధరలకు మండుతున్న ఎండలకు కనీసంనికి రోజుకి 600 ఇవ్వాలి ధరలకు అనుకూలంగా ఇవ్వాలని డిమాండ్

మూడు ఫోటోలు పేరుతో ఉపాధి పనిని దూరం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం రోజురోజుకీ పనికి దూరమవుతున్న ఉపాధి కార్మికులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేదని మంచినీరు గాని టెంటు ఆటో ఛార్జింగ్ గడ్డపాలుగు బిల్లు తట్టలు బిల్లు మెట్లు పారదర్శకం ఎటువంటి కూడా లేకుండా మోడీ ప్రభుత్వం రద్దు చేసింది బ్యాంకులో ఎంతపడితే అంతే తీసుకోండి అని అధికారులు చెబుతున్నారు ప్రభుత్వం ఆ రకంగా నిర్మించడం వల్ల మేమేమి చేయలేమని అధికారులు చెప్తున్నారు గతంలో పే స్లిప్ లు ఇచ్చేవారు ఇప్పుడు రద్దు చేయడం వల్ల ఎంత పడుతున్నాయి అనేది కూడా తెలియకపోవటం ఆందోళన చెందుతున్న ఉపాధి కార్మికులు పని ఉంటుందా పోతుందనే భయం ఆందోళనలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బయ్య రాము, అద్యక్షులు అబిదా, రాములు మరియమ్మ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసినా మెచ్చా నాగేశ్వరరావు.

- గంధం వారి వివాహ వేడుకలో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 27,**నేడు భారత రాష్ట్ర సమితి పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట రింగ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం అనంతరం పేరాయిగుడెం గ్రామంలో గంధం వారి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు....తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో రాష్ట్రం ఏర్పాటు చేసుకొని... వారి పరిపాలనలో 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కున్నామని. తెలంగాణ రాష్ట్రం కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా అండగా నిలబడే ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని...అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్, వగ్గెల పూజ,ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,వైస్ ఎంపీపీ ఫణీంద్ర,మాజీ జడ్పీటీసీ,టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ,మోహన్ రెడ్డి,సంక ప్రసాద్, తాడేపల్లి రవి,కాసాని చంద్ర మోహన్, గుడవర్తి వెంకటేశ్వరరావు,చిప్పనపల్లి బజారయ్య,నారం రాజ్ శేఖర్, చిప్పనపల్లి శ్రీను,యువ నాయకులు మోటూరి మోహన్,సోమాని శ్రీను,తగరం హరి,రఘు రాం,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మణుగూరు కొత్తగూడెం బస్సు సర్వీసుల సంఖ్య పెంచాలి.

మణుగూరు డిపో మేనేజర్ తేజావత్ స్వామికి వినతిపత్రం అందజేసిన ఐఎఫ్ టియు నాయకులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మణుగూరు కొత్తగూడెం బస్సు సర్వీసుల సంఖ్య పెంచాలని కోరుతూ శనివారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యం లో మణుగూరు డిపో మేనేజర్ తేజావత్ స్వామి కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మణుగూరు కొత్తగూడెం బస్సు సర్వీసుల సంఖ్య లేకపోవడం తో మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్లాలన్న కొత్తగూడెం నుండి మణుగూరు తిరుగు ప్రయాణం రావాలన్న మణుగూరు వాసులకు ఒక ఛాలెంజ్ గా తయారయింద న్నారు, ఈ ఈ బస్సులలో సీటు దొరికింది అంటే వాళ్లు అదృష్టవం తులనే చెప్పాలన్నారు, మధ్యాహ్నం సమయాలలో మణుగూరు బస్సు కోసం కొత్తగూడెం బస్టాండ్ లో మూడు బస్సులకు మించి ప్రయాణికులు వేచి ఉంటే ఆ సమయంలో ఒక బస్సు వస్తే ఆ వచ్చిన బస్సు స్టాండింగ్ ఉంటే వేచి ఉన్న వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించు కోవచ్చున్నారు, ఈ సమయంలో ఏదైనా మణుగూరు బస్సు వస్తే చంటి పిల్లలను సంకనేత్తుకుని బస్సుల వద్దకు పరిగెత్తుతున్న తల్లులను చూస్తే మనసుకు బాధ కలుగు తుందన్నారు, ఇక మణుగూరు బొగ్గు గనులలో పని చేస్తూ కొత్తగూడెం నుండి ప్రతిరోజు రాకపోకలు కొనసాగించే సింగరేణి కార్మికుల వెతలు వర్ణనాతీతం కారణాలు ఏమైనప్పటికీ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మణుగూరు డిపో నుండి బస్సులు నడపలేక పోతున్నారన ఆర్టీసీ యాజమాన్యంపై ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని , ప్రయాణికుల రద్దీతో ఈ రూట్లో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు కూడా అలసిపోతున్నార న్నారు, "బస్సు చక్రం ప్రగతికి చిహ్నం"ఇప్పటికైనా మణుగూరు ఆర్టీసీ డిపో యాజమాన్యం ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్తగూడెం మణుగూరు బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నామన్నారు, డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు, ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మంగీలాల్, ఉప్పల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు మరియు ధృవపత్రాల పంపిణీ..




**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 27:**భువనగిరి పట్టణం లోని స్థానిక జలీల్ పుర లో ఖదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాలలో బహుమతులు మరియు ధృవపత్రాల పంపిణీ వార్షిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ ఖదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల భువనగిరి పట్టణంలో తొలి ధార్మిక, ఆధునిక విద్యా సంస్థ అని అన్నారు. ఇది 100 సంవత్సరాలుగా స్థాపించబడింది, దినినిర్ హజ్రత్ షా జలీల్–ఉల్–హక్ ఖాద్రీ గారూ స్థాపించారు. చదువుకున్న పిల్లలే ఈ దేశానికి ఉజ్వల భవిష్యత్తు అని అన్నారు. పిల్లలు చదువుకుంటే దేశం కూడా పురోగమిస్తుంది. విద్య ద్వారానే సమాజ సంస్కరణ సాధ్యమని అన్నారు. మెరుగైన సమాజాభివృద్ధికి విద్యావంతులు కావడం ముఖ్యం. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కష్టపడి మరియు నిజమైన అంకితభావంతో చదువుకోవడం ద్వారా మీ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోండి. స్కూల్ లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. స్కూల్ కమిటీ ఇక్కడి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. మరియు పిల్లల విద్యా కార్యకలాపాలను సమీక్షించాలని వారు అన్నారు. అనంతరం వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ అధ్యక్షుడు ముస్తాక్ చౌదరి,అత్తా ఉర్ రెహమాన్,ఉపాధ్యక్షులు షకీల్,ముస్తఫా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కాజిమ్ అహ్మద్, కోశాధికారి రహీముద్దీన్, ఇక్బాల్ అహ్మద్,కమిటీ సలహాదారుడు అబ్దుల్ మతీన్,ఉస్మాన్ చౌదరి, షుజావుద్దీన్,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పొరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 27** ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో భద్రాచలం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని మనందరి ప్రియతమ నాయకుడు యువనేత రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసే లక్ష్యం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుకొచ్చి పార్టీ గెలుపు కై తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వారితో పాటుగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వినీల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు,టి వెంకటేశ్వర్లు,బంధం శ్రీనివాస్,శేషు,బసవరాజు,శ్రీను, నాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆలీమ్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత, హసీనా,జయ ఆర్ జి సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్ధి గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుధీర్ కుమార్,వరుణ్, సాంబశివరావు, ఆనిత్,కే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ప్రగతికి విద్యార్థులే చోదక శక్తి.

- పి డి ఎస్ యు రాష్ట్ర కౌన్సిల్ లో అంబటి నాగయ్య




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూ గర్ ఫక్షన్ హాలు (కా..జార్జి, జెసిఎస్ నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ సాంబ అధ్యక్షత వహించగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంది అని నాటి మహనీయులు పేర్కొంటే నేటి మన పాలకులు మత గ్రంథాల్లోనే ఉందని చెబుతూ భారే వాట్సాప్ యూనివర్సిటీ నుంచి అనేక అసత్యాలను సృష్టిస్తూ విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేస్తున్నారని చదువుల్లో సారం లేకుండా చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని, పోరాట పటమని నీరుగారు స్తున్నారు. సమాజ బాధ్యత నుండి విద్యను పక్కకు నెట్టేస్తున్నారు. సమాజ ప్రగతిని మూడత్వంలోకి నడిపిస్తూన్నారు. ఇలాంటి క్రమంలో ఎన్నో పోరాటాలను నిర్వహించిన విద్యార్థులు సమాజ చోదక శక్తిగా ఉన్న విద్యార్థులు విద్య వ్యతిరేక విధానాలను తిప్పికొట్టలని వారు పిలుపునిచ్చారు.

పి డి ఎస్ యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూలి పాలకులు విద్యను వ్యాపార సరుకుగా చూస్తున్నారని విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా నేటి పాలకవర్గాలు ఉన్నాయి దేశంలో దేశ ప్రగతి అశాస్త్రీయ వైపు నడిపించేందుకు నేటి పాలకులు విద్యారంగాన్ని మొత్తాన్ని కూడా కుప్పకూల్చే పరిస్థితిని తీసుకొస్తున్నారు. అందరికీ ఉచిత విద్య నాణ్యమైన విద్య అందించడం పాలకుల కనీస బాధ్యతగా ఉండాలని 1966 లోనే వచ్చిన ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫారసులను పాలకవర్గాలు పక్కన పెట్టాయి. విద్యను గాట్స్ ఒప్పందంలో చేర్చడం వలన విద్య లాభాల పంటలా మారింది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చి భారతీయ విద్యా రంగంలో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలను తొలగించి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయ కరణ చేసే కుట్రలు జరుగుతున్నాయి. ఈ దేశ సంపద సృష్టిలో ప్రధానమైన శ్రామిక వర్గాలకు ఆదివాసీలకు మూలవాసులకు దోపిడి పీడన వివక్షతకు గురవుతున్న వర్గాలకు విద్యను అందకుండా చేయడం ద్వారా మనువాద భావజాలంతో కూడిన దేశంగా తయారు చేయడం వీరి లక్ష్యంగా ఉంది. మనువాద ఆలోచన విధానాలను విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ప్రధాన బాధ్యత కూడా విద్యార్థులగా మన పై ఉంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటుంది. గత పదిళ్ళా కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా విధ్వంసం చేసింది. విశ్వవిద్యాలయాలకు విసి లను నియమించ కుండా యూనివర్సిటీ మనుగడను ప్రశ్నార్థకం చేసింది. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా 30% మాత్రమే ఉన్న అధ్యాపకుల చేత నేడు యూనివర్సిటీలో బోధన జరుగుతుంది. ఇంకా ప్రాథమిక పాఠశాలలకు కనీసం మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులు లేరన్న సాకుతో 5000 ఒక పైగా పాఠశాలను మూసి చేశారు ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు హామీలు చేసింది. విద్యారంగాన్ని కి పెద్దపీట వేస్తానని ప్రకటించి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాల్సిన చోట 7.8% శాతం మాత్రమే కేటాయించింది అంతేకాదు గాడి దప్పిన విద్యారంగాన్ని సరిచేయడానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్య రంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది కానీ అవేం పట్టకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అందుకే ఉద్యమలను మరిత ఉదృతం చేయవలసిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి క్రిష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సతీష్, రమేష్ తదితరులు ప్రసంగించారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన మామిడిపల్లి గోపాల్ రెడ్డి, శిల్ప దంపతులు
- అన్నదానానికి 5వేలు, 50 కిలోల బియ్యం విరాళం అందజేసిన దేవునిపల్లి భాస్కర్ గౌడ్
- దేవాలయ అభివృద్ధికి 5000 రూపాయలు విరాళం అందజేసిన సుగుణ సాయి చందు




**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : ఏప్రిల్ 27 ( సి కె న్యూస్ )**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చర్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మామిడిపల్లి గోపాల్ రెడ్డి, శిల్ప దంపతులు దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి దేవునిపల్లి భాస్కర్ గౌడ్ 5వేలు, 50 కిలోల బియ్యం విరాళం అందజేశారు. భజన భక్త బృందం సభ్యురాలు సుగుణ సాయి చంద్ దేవాలయ అభివృద్ధికి 5000 రూపాయలు విరాళం అందజేశారు. నగర్ నరసింహారెడ్డి 50 కిలోల బియ్యం ఒక నూనె ప్యాకెట్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన గోపాల్ రెడ్డి దంపతులను మరియు అన్నదానానికి దేవాలయాలకు విరాళం అందజేసిన దాతలు భాస్కర్ గౌడ్, నరసింహారెడ్డి, సుగుణ సాయి చందు లను ఆలయ అర్చకులు కృతజ్ఞతలు తెలిపి శాలువా పూలమాలలతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే డే ను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్



**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**పెంట్లవెల్లి మండల సిఐటియు అనుబంధ సంఘాలైన ముఖ్య కార్యకర్తల సమావేశము సిఐటియు కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం శివలీల అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మాట్లాడారు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు 1886 లో అమెరికా దేశం చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కావాలని చెప్పేసి ఆరోజు కార్మిక వర్గం పోరాటం నిర్వహిస్తే చాలా మంది కార్మికులను కాల్చి చంపి నారు వారి రక్తంలో తడిసిన ఎర్ర గుడ్డలను ప్రపంచవ్యాప్తంగా ఈరోజు మేడే పండుగ నిర్వహించుకుంటున్నాము అనీ ఆయన అన్నారు ప్రస్తుతము కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము కార్మికులకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు గా చేసినారు కార్మికులకు ఉన్న హక్కులు అన్ని కూడా కాల రాయబడినవి అందుకే ఈ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే దేశం మొత్తంగా ప్రమాదంలో పడుతుందని ఆయన అన్నారు అందుకే ఈ బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు సంబంధించిన కార్మిక నాయకులు పాల్గొన్నారు సిఐటియు నాయకులు తిమ్మస్వామి, చిట్టెమ్మ, ఈశ్వర్, నరసింహ, అంబులమ్మ, వెంకమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన యువ నేత భీమగోని సంతోష్ గౌడ్.....



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 27:**ఆలేరు మండలంలోని కొలనుపాక లో శనివారం యువ నేత భీమగోని సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కోసం మజ్జిగను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఉపాధి హామీ కూలీలు సంతోష్ ను అభినందించారు. ఆయన వెంట నరేష్ ,సంపత్, సారయ్య తదితరులు ఉన్నారు

## గూడూరు మండల పర్యటనలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్



### వ్యత్యాసం చూసుకొని ఓటేయండి. మెరుగైన పాలన ముందుంది

**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (27-04-2024)**మంచి జరిగి ఉంటే ఓటు వేయండనే నేత జగన్ మంచి జరగకపోయినా ఓటు కోసం వచ్చే బాబువ్యత్యాసం చూసుకొని ఓటేయండి. మెరుగైన పాలన ముందుంది

గూడూరు మండల పర్యటనలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

మీ బిడ్డ మీకు మంచి చేసి ఉంటే ఓటు వేయండి అని ధైర్యంగా అడగగలిగిన నేత ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని" గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. 14 ఏళ్ల తెలుగుదేశం పాలనలో మంచి జరగకపోయినా..! ఓటు కోసం వచ్చే నేత చంద్రబాబు అని చెప్పారు. ఇద్దరిలోనూ వ్యత్యాసాన్ని చూసుకొని ఓటు వేసి ఆదరించాలని, మెరుగైన పాలన ముందుందని ఆయన వివరించారు. తిరుపతి జిల్లా గూడూరు మండలంలోని పారిచర్ల, రాజుపాలెం, వెడిచర్ల, కొండగుంట, కుందకూరు, గొల్లపల్లి, కొమ్మనేటూరు, కందలి, తుంగపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రచారం నిర్వహించారు. మండుటెండలోను ఆయన ప్రచారం కొనసాగింది. ప్రతి గ్రామంలోనూ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉన్న ఆలయాల్లో దర్శనం అనంతరం మేరిగ మురళీధర్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలను పంచుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తి నీ ఆదరించాలని కోరారు. ఆయా గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత యద్ధల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని, ఎంపీపీ గురవయ్య, వైస్ ఎంపీపీ మెడనోలు శ్రీనివాసులు రెడ్డి,బాబు రెడ్డి, మనుబోలు కృష్ణయ్య,సన్నిబోయిన మహేంద్ర, పాలిచర్ల భాస్కర్ రెడ్డి, కుందుకూరు సర్పంచ్ శ్రీనివాసులు,నరసయ్య, సిద్దయ్య,బత్తల రాజేష్,కోమనేటూరు సర్పంచ్ గోపాలు,కందల సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు,మస్తాన్ రెడ్డి,వెంకట రమణయ్య,కొండూరు సునీల్ రెడ్డి,కొట్టు అశోక్, పాలిచర్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్ర కు బయలుదేరిన జటప్రోలు బీఆర్ఎస్ నాయకులు

- నాగర్ కర్నూల్ ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుంటాం
- ఆర్ఎస్పీ తోనే నాగర్ కర్నూల్ అభివృద్ధి సాధ్యం
- జటప్రోలు గ్రామ యువ నాయకులు
- జటప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ ఆధ్వర్యంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులతో శనివారం నాగర్ కర్నూల్ కు బయలుదేరడం జరిగింది తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన బస్సు యాత్రలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ కు విచ్చేస్తున్న సందర్భంగా గ్రామంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులతో పెద్ద ఎత్తున మాజీ సీఎం కేసీఆర్ కు స్వాగతం పలకడానికి జటప్రోలు గ్రామం నుంచి బయలుదేరారు అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నాగర్ కర్నూల్ ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుంటామని మా శక్తి ఉన్నంతవరకు ఆయనను గెలిపించడానికి పోరాడుతామని ఆయన తెలిపారు అలాగే మాజీ సీఎం కేసీఆర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని బలపరచడానికి రోడ్ షో లో పాల్గొంటున్నందున గ్రామ యువ బీఆర్ఎస్ నాయకులు గ్రామంలో ఉన్న చౌరస్తా దగ్గర పెద్ద పెద్ద నినాదాలతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుంటామనీ వారు నినాదాలు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రవి కుమార్ , గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు, పెద్దలు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున రోడ్ షో కు బయలుదేరారు



## భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం..



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 27:**శనివారం రోజున ఆలేరు పట్టణంలోని జంగాల బస్తి ఆదర్శనగర్ పలు కాలనీలలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ మాట్లాడుతూ..ఆలేరు పట్టణంలో సిపిఎం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు మంచి స్పందన వస్తుందని ప్రజలు స్వచ్ఛందంగా పేదలు కార్మికుల కోసం పని చేసే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థిని కాదని డబ్బులు ఉన్న వాళ్ళకి మనం ఓట్లు వేసి గెలిపిస్తే వాళ్లు పార్లమెంట్ కి వెళ్ళి మన ఓటు వల్ల తమకు ఉన్న వందల కోట్ల ఆస్తిని వేలకోట్లకు కోట్లకు పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది కానీ మన ఓటు వల్ల మనకు లాభం కలిగే పరిస్థితి లేదని అన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్ ను గెలిపించి ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ డివైఎఫ్ఐ నాయకులు ఉద్యమాన్ని విప్లవ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సుధా రాణికి ఉగాది పురస్కారం

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు, వితంతువులు, దివ్యాంగులు, దినసరి కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుధారాణికి సూర్య చంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ ఉగాది పురస్కారాన్ని అందజేసింది. శనివారం హైదరాబాదులోని భారత వికాస్ పరిషత్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పద్మాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధారాణి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆమె సేవా దృక్పథం ఎంతో మందికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న సుధారాణి మాట్లాడుతూ తనకు ఈ అవార్డు ఎంతో ప్రత్యేకమని, తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తన ట్రస్టు తరఫున మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాలలో వార్డ్ బాయ్ లకు, పరుగు పందెం అర్హులకు భూ నిర్వాసితులకు, న్యాయం చేయాలి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేత

సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాలలో వార్డ్ బాయ్ లకు, పరుగు పందెం అర్హులకు భూ నిర్వాసితులకు, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో అవినీతికి సంబంధించి స్థానిక నిరుద్యోగుల నుండి సంబంధిత కాంట్రాక్టర్ అనుచరులు ఇక్కడే తిష్ట వేసి లక్షలు వసూలు చేస్తున్నారన్నది మాకున్న సమాచారం పరుగు పందెంలో అర్హత సాధించిన నిర్వాసితులకు కావచ్చు ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పర్మినెంట్ వార్డు బాయ్ ల రాకతో ఉపాధి కోల్పోయిన వారిలో మిగిలిన ఇద్దరు వార్డు బాయ్ లు కావచ్చు కాంట్రాక్టర్ పక్కన పెట్టారన్నది కూడా అంతే వాస్తవం ఇప్పటికే 30 మందికి పైగా సెక్యూరిటీ గార్డులుగా పనిలో చేరారని తెలిసింది, ఇంకా కొంతమంది మెడికల్ విటిసి శిక్షణ లో ఉన్నారని కూడా సమాచారం ఉంది, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడినా దాన్ని కూడా కట్టడి చేయాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానిదే నని జేఏసీగా మేము అభిప్రాయ పడుతున్నాము, కాంట్రాక్టర్ అవినీతిపై ఏరియా యాజమాన్యానికి లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేశామని పత్రికలో వార్తలు కూడా చూశాము,ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే దీని ప్రభావం రేపు జరగబోయే మణుగూరు ఓసి ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ప్రభావం పడే అవకాశం ఉంది, మాకు ఎలాంటి ఉపాధి కల్పించడం లేదు అని ఇప్పటికే నిర్వాసితులు ప్రకటిస్తున్న సందర్భం, మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు గానే కాకుండా ఒక బాధ్యత కలిగిన రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలుగా మా విజ్ఞప్తిని సింగరేణి యాజమాన్యం గౌరవించాలని కోరుతున్నాం, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ గారిని మందలించి ఐనా సరే లేదా గట్టిఆదేశాలు జారీ చేసి ఐనా పర్వాలేదు ఉపాధి కోల్పోయిన ఇద్దరు వార్డ్ బాయ్ లకు నిర్వాసితులకు, పరుగు పందెంలో అర్హులకు ఉపాధి కల్పించే విధంగా ఏరియా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతున్నాము కాంట్రాక్టర్లు ఎంతటి వారైనా సింగరేణి అధికారుల ఆదేశాలు అమలు చేయాల్సిందే అవినీతి కాంట్రాక్టర్లను నియంత్రించే విషయంలో సింగరేణి యాజమాన్యం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని కోరుతున్నాం అలాగే ఈ క్రింది సమస్య కూడా పరిష్కరించాలని కోరుతున్నాము 1) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నిర్వాసితులకు మరియు ఉపాధి కోల్పోయిన వార్డు బాయ్ లకు పరుగు పందెంలో అర్హత పొందిన వారికి న్యాయం చేయాలి కాంట్రాక్టర్ అవినీతిపై చర్యలు చేపట్టాలి

2) ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి 3) వృత్తి పన్ను పేరుతో కాంట్రాక్టర్ విధిస్తున్న జీతపు కోతను నిలిపివేయాలి

4) 2024 మార్చి 31 వరకు సీఎం పిఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు అందజేయాలి ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగి లాల్, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఏరియా నాయకులు సమ్మయ్య, పి ఓ డబ్ల్యు కార్యదర్శి సాధన పల్లి రవి విద్యాసాగర్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుక కు హాజరైన కోరం సురేందర్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 27,**

ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం బాలాజీపేట గ్రామపంచాయతీ చెందిన మాజీ ఉపసర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె లికిత వివాహ వేడుకల కార్యక్రమానికి ఎల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

హాజరైయ్యారు నూతన వధువు కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు

ఈ వివాహ కార్యక్రమానికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, బాలాజీపేట గ్రామ నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అధికారంలోకి రాగానే గంజాయి ముఠాలను అణచి వేస్తాం

**(కాకినాడ / పెద్దాపురం సీ కే న్యూస్:**ఏపీలో దాదాపు 30వేల మంది మహిళలు అదృశ్యం అయినా సీఎం జగన్ ఒక్కసారి కూడా స్పందించలేదని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. అంతేకాదు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గంజాయి దొరుకుతుందని.. ఇది రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు ఏమాత్రం మంచిదికాదని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రూరల్ , పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడుతూ.. వైసీపీ సర్కార్‌పై విమర్శలు చేశారు

కూటమి ప్రభుత్వం ఏపీలో ఏర్పాటు కాబోతుందని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక గంజాయిని విక్రయించే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని పవన్ వ్యాఖ్యానించారు.

జగన్ ముఖ్యమంత్రి హెూదాలో ఉన్నారనే విషయం మర్చిపోయి.. సీఎంలా కాకుండా సారా వ్యాపారిలా మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కన్నబాబు అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్ వేస్తే కన్నబాబుకి ముడుపులు ఇవ్వాల్సి వస్తోందని చెప్పారు. వైసీపీ నాయకుల వేధింపులు తాళలేకే ఓ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నాడని పవన్ కల్యాణ్ అన్నారు.

యువత జగన్ సర్కార్‌పై పోరాడాలని పవన్ అన్నారు. రౌడీయిజానికి భయపడితే ఎక్కడికి పారిపోతారు.. జగన్‌ను గద్దె దించేవరకు పోరాడాలని అన్నారు. ఐదేళ్లలో రూ.70 కోట్లు ట్యాక్స్ కట్టానంటే ఎంత సంపాదించగలనో అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజల కోసమే తాను రోడ్లపైకి వచ్చాననీ.. వారికి న్యాయం జరగాలన్నదే తన ధ్యేయమని పవన్ కల్యాణ్ అన్నారను.. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని.. అప్పుడే సమాజం బాగుపడుతుందని పవన్ వ్యాఖ్యానించారు

# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్ .**లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని శనివారం సత్తుపల్లి మండలం మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ బి. గంగారం వద్ద ఏర్పాటుచేసిన ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ను సాధారణ ఎన్నికల పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే , ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తనిఖీచేసి, అధికారులకు సూచనలు చేసినారు అనంతరం మండలం పరిధిలోని కిష్టారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సదుపాయాలను తనిఖీ చేసి , స్థానిక జ్యోతి నిలయం హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సత్తుపల్లి సెగ్మెంట్ ఈ వి ఎమ్ స్ట్రాంగ్ రూం, కమీషనింగ్ రూం లను తనిఖీచేసి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించినరు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలి.-డా. సంజయ్ జి. కోల్టే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే అన్నారు. శని వారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు , శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిత్ రాజ్ లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయం తో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు.

పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, నిఘా పకడ్బందీగా చేపట్టాలని, సీజర్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని ఆయన తెలిపారు.

వ్యయ పరిశీలకులు , శంకర ఆనంద్ మిశ్రా లు




మాట్లాడుతూ, వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజర్ ల విషయంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సెగ్మెంట్ లు రెండు (కొత్తగూడెం మరియు అశ్వారావుపేట) మన జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. వాటికి సహాయ రిటర్నింగ్ అధికారులు గా ఆర్. డి. ఓ కొత్తగూడెం మరియు అధనపు కలెక్టర్ (రెవెన్యూ ) ఉన్నారన్నారు. అందరు ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎంసిసి, బందోబస్తు, శిక్షణ, ఎక్సైజ్, ఏఎంఎఫ్, రవాణా, వ్యయ పర్యవేక్షణ, కంట్రోల్ రూం, సువిధ అనుమతులు, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన , నోడల్ ఆఫీసర్లు, ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ లో చేరిన కట్టెల లింగస్వామి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 27:**దేశంలో బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని కట్టెల లింగస్వామి అన్నారు.

నేడు మునుగోడు శాసనసభ్యులు రాజ గోపాల్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

దేశాన్ని అప్పులల్లో ముంచి, మతాల పేరిట, దేవుళ్ళ పేరిట ప్రజలను విభజిస్తున్న బీజేపీ పార్టీని గద్దె దించే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది అందుకే లౌకికవాద, ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన అన్నారు. బీజేపీని గెలిపించడానికే బిఆర్ఎస్ నామమాత్రపు అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపి బిజెపిని గెలిపించడానికి ఎదురుచూస్తుందన్నారు.

ఆయనతో పాటు చేరిన వారిలో యువజన నాయకులు ఏర్పుల సాయి కుమార్,కట్టెల ప్రకాశ్, నవీన్ కుమార్, ప్రదీప్ తదితరులున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్డీఏ కూటమిని గెలిపించాలి

- గూడూరు నగర బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (27-04-2024)**భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఎన్డీఏ కూటమిని గెలిపించాలని గూడూరు నగర బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు కోరారు. శనివారం గూడూరు నగర బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో , బిజెపి నాయకులతో కలిసి గూడూరు రెండో పట్టణ నర్సింగరావుపేట, సున్నపుపబట్టి వీధి, ఎస్ ఆర్ ఏ సినిమా హాల్ సెంటర్లో గడపగడపకు ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అమలపరిచిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం నగర అధ్యక్షులు మాట్లాడుతూ మే నెల 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు గుర్తు కమలం మీద, అదే విధముగా ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పాశింసునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఎన్డీఏ కూటమి అయిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతారని హామీ ఇచ్చారు. అదేవిధంగా గూడూరు పట్టణ శివారులోని గాంధీ నగర్ లో గూడూరు టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జి జీవి నాయుడు ఆధ్వర్యంలో గూడూరు టౌన్ గాంధీనగర్లో, ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లివరప్రసాద రావును, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లను భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యువ బిజెపి నాయకులు మధిర సునీల్ కుమార్, గూడూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికలు సురేష్, ఉపాధ్యక్షులు రావుల శీనయ్య గౌడ్, టౌన్ కార్యదర్శులు గుంజి ప్రేమ్ సుందర్, చిట్టి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూనంనేని సమక్షంలో వంద కుటుంబాలు చేరికలు.

- ప్రజల సమస్యలు, పార్టీ విస్తరణ లక్ష్యయంగా కార్యకర్తలు పనిచేయాలి.
- మతోన్మాద బీజీపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ.
- సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ శ్రేణులు భాధ్యతగా పనిచేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27,**

సుజాతనగర్ మండల పరిధిలోని నాయకుల గూడెం, మంగ్రితండా, సుజాతనగర్ తదితర గ్రామాల నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో వంద కుటుంబాలవారు శనివారం సీపీఐలో చేరారు. ఈ మేరకు మండలంలోని నాయకులగూడెం, మంగ్రితండా గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వీరు సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పు పార్టీలోకి లికూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ మతోన్మాద, కార్పొరేట్ బీజీపీ ప్రభుత్వాన్ని గద్దెదించితేనే దేశానికి, దేశ సంపదకు రక్షణ ఏర్పడుతుండం, ప్రజాస్వామ్యం పరిరక్షించ బడుతుందని కూనంనేని అన్నారు. పదేళ్ల మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూనే కొనసాగిందని, రైతులు మొదలు సామాన్య ప్రజలు కష్టాలతోనే కళవెళ్లదీశారని అన్నారు. మళ్ళీ బిజెపి గద్దెనెక్కితే దేశం అదోగతి పాలవుతుందని, విచ్చలవిడిగా ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ చట్టాలని తీసుకువచ్చి బ్రతుకు లేకుండా చేస్తారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలను ఆయుధంగా మలుచుకొని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీపై నమ్మకంతో కొత్తగూడెం నియోజకవర్గ స్థానంలో గెలిపించి చట్టసభకు పంపారని వారి నమ్మకానికి అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీర్చేందుకు ఎల్లవేళలా సిపిఐ సిద్ధంగా ఉంటుందని అన్నారు. సిపిఐలో చేరినవారిలో మండే నాగేశ్వర్ రావు, మండే నాగరాజ రాజేశ్వరి, వీరరావు, బాలు లక్ష్మీనారాయణ, మూడు శ్రీను, శంకర్, గుగులోత్ శ్రీను, భూక్యా వినోద్ కుమార్, మూడు హస్లీ, భూక్యా చిట్టెమ్మ, బొడ్డు నాగమణి, ఎస్ కె ఎంబీ, కళావతి తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర రావు, మంగ్యా, పొదిల శ్రీనివాస్, వేల్పుల భాస్కర్, వీర్ల మల్లేష్, దండు నాగేశ్వర్ రావు, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, బొడ్డు కేశవరావు, కుమారి కృష్ణ, గణేష్, కొర్ర లక్ష్మ, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక కు హాజరైన కోరం సురేందర్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 27,ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం బాలాజీపేట గ్రామపంచాయతీ చెందిన మాజీ ఉపసర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె లికిత వివాహ వేడుకల కార్యక్రమానికి ఎల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్హాజరైయ్యారు నూతన వధువు కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు ఈ వివాహ కార్యక్రమానికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, బాలాజీపేట గ్రామ నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలం నాటికి సుభాష్ నగర్ ప్రాంతంలో కరకట్ట నిర్మాణం పూర్తి చేయండి.

- శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 27, భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ లోకి ప్రతి ఏడాది వర్షాకాలం గోదావరి వరద పొంగి ప్రవహించడం వల్ల కాలనీ మొత్తం ముంపుకు గురై కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనటం జరుగుతున్నది. ఆ కాలనీ వాసులు ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు మంత్రులకు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ వారి రోదన అరణ్య రోదనగానే ఉండేది.

అయితే శాసనసభ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఆ కాలనీ వాసుల ఓట్ల కోసం హడావుడిగా 40 కోట్ల వ్యయంతో కరకట్ట పొడిగింపు ప్రణాళిక సిద్ధం చేసి ఆ కాలనీవాసులను ముంపు నుండి బయట పడేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఎన్నికల కోడ్ వచ్చే రోజే ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చే హడావుడిగా శంకుస్థాపన కూడా చేయించారు.

భద్రాచలం నియోజకవర్గంలో బారాస అభ్యర్థి తెల్ల వెంకటరావు ఎమ్మెల్యే గా గెలుపొందినప్పటికీ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వునట్లుగా తయారైంది.

దీంతో ఈ ప్రాంతం పైన, భద్రాచలం పైన పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంతో పాటు కరకట్ట నిర్మాణం సైతం పూర్తిచేసి సకాలంలో సుభాష్ నగర్ ప్రజలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, టెండర్ సైతం పూర్తి చేయించారు.

అయితే పాలనాపరమైన అనుమతులు లభించినప్పటికీ కరకట్ట నిర్మాణ పనులలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. కరకట్ట నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది.

దీంతో సుభాష్ నగర్ కాలనీవాసులు అందరూ కరకట్ట నిర్మాణ జాప్యం గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి శనివారం నాడు మరోసారి తీసుకుని వచ్చారు.

దీంతో తుమ్మల నాగేశ్వరరావు వెంటనే జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తో మాట్లాడుతూ సుభాష్ నగర్ ప్రజలను ఆదుకుంటానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం నిధులతో యుద్ధ ప్రాతిపదికన కడకట్ట నిర్మాణ పనులు ప్రారంభించి వర్షాకాలం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరకట్ట నిర్మాణ కాంట్రాక్టర్ తో వెంటనే మాట్లాడి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ నీ ఈ సందర్భంగా మంత్రి కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేయాలి

- కొడారి వెంకటేష్.
- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 27:యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేసి, విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం గర్భిణీ కి అందించిన ఆహారంలో ఈగలు పడి చనిపోయి ఉండడం, అంగన్వాడీ కార్యకర్తల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత నెలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కేమెరాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సూచించారని వెంకటేష్ గుర్తు చేశారు. అధికారులు వెంటనే ముఖ్యమంత్రి సూచనలు అమలు చేసి, పసి పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)ఏప్రిల్ 27: మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ సిపిఎం మున్సిపాలిటీ సీనియర్ నాయకులు మాజీ చౌటుప్పల్ వార్డు సభ్యులు బత్తుల విప్లవ కుమార్ 10వ వార్డు కార్యదర్శి దేపరాజు సహాయ కార్యదర్శి ఎర్రసాని సతీష్ కుమార్,మొగుదాల రాములు, బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, గోశిక నరసింహ, వీరితోపాటు వివిధ పార్టీల నుండి 75 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తుందని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుండడం అభినందనీయం అన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని త్వరలోనే ఆ భగవంతుడి ఆశీర్వాదంతో మునుగోడు ప్రజల దీవెనలతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయమన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ నేతృత్వంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, సంద గళ్ళ సతీష్, బొబ్బిళ్ళ మురళి, ఎండి హన్ను, బొంగు జంగయ్య గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, చెవగొని వెంకటేష్ గౌడ్, పాక చిరంజీవి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి తో నిర్వహించిన సోషల్ మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్.




సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరాం నాయక్:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మెన్ మన్నే సతీష్ మరియు రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ గారి ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ పట్టణ పరిధిలోని జూబ్లీహిల్స్ నందు గల సీఎం క్యాంప్ ఆఫీస్ నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గౌ" శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు హాజరైన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, భువనగిరి అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జ్ నవీన్ రాథోడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బోంద పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ముఖ్య పాత్ర పోషించిందని హర్షం వ్యక్తం చేస్తూ. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో అదే పట్టుదలతో సోషల్ మీడియా సైనికులందరూ బిజెపి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాలను ప్రజలకు తెలిసేలా కృషి చేయాలని. తెలంగాణ రాష్ట్రంలో ఒకటే లెక్క 14 పక్కా అనే నినాదంతో 14 ఎంపి స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారి రుణం తీర్చుకోవాలని తెలియజేస్తూ. సోషల్ మీడియాలో కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని తెలియజేశారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దగోని రమేష్ మౌనిక గౌడ్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 27 మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి మునుగోడు క్యాంపు కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ పెద్దగోని మౌనిక గౌడ్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై శక్తి సూపర్ షి సభ్యులు సైనికులుగా పనిచేయాలని పార్టీ కోసం కష్టపడిన శక్తి సూపర్ షి నాయకురాళ్లకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

## వెయ్యి బైక్ లతో ఎన్డీయే కూటమి ర్యాలీబాలయ్యకు గూడూరులో ఘన స్వాగతం



తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (27-04-2024)హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం రాత్రిఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరుకు విచ్చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు రెండవ పట్టణంలోని కోర్టు సెంటర్లో భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. వెయ్యి బైక్ లతో కోర్టు సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. జీఎస్. రాయులు సెంటర్, వివేకానందరోడ్డు, రైల్వే స్టేషన్ మీదుగా బైక్ ర్యాలీ టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకుంది. బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ఎన్నికల పరిశీలకులు షేక్. కరీముల్లా, తానంకి నానాజీ, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్, వాటంబేటి శివకుమార్ తదితరులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో రోడ్ షో నిర్వహించారు. వాహనం అగ్రభాగాన వెయ్యి బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

## సంక్షేమ పథకాలలో సారధి జగన్మోహన్ రెడ్డి పట్ల పెరుగుతున్న ఆదరణ



తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (27-04-2024)నవరత్నాలు. సంక్షేమ పథకాల రథసారథి. వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది .ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శనివారం రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని ఎమ్మెల్యేగా మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

గూడూరు పట్టణంలోని 24వార్డు ఇందిరా నగర్ టర్నింగ్ నందు ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. మాజీ కౌన్సిలర్ నర్సన,, యూత్ ప్రెసిడెంట్ వినోద్,శ్రీనాథ్, మురళి,,సుబ్రహ్మణ్యం,, శ్రీనివాసులు రెడ్డి,,పూర్ణ,,సురేష్ ఇసల్ల, బాల, తిరుమల సురేష్,..

## తల్లాడలో చెక్ పోస్ట్ ను పరిశీలించిన వైరా సీఐ నునావత్ సాగర్..

మండుటెండలో వాహనాలను తనిఖీచేసిన సీఐ..





ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్

దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. మండుటెండలో సైతం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్య రాజ్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ ఎస్ కారు..తుక్కు తుక్కే..

- రఘురాం రెడ్డి కి భారీ విజయాన్ని అందిద్దాం
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయి
- కొత్తగూడెం నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి





**సికె న్యూస్ ప్రతినిధి ,కొత్తగూడెం:** ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు తుక్కు తుక్కు కానుందని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజారిటీ అందిద్దామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
శనివారం రాత్రి కొత్తగూడెంలో నిర్వహించిన కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి వివిధ పార్టీల నుంచి బీ ఆర్ఎస్లో చేరి అక్కడ ఇమడలేక కాంగ్రెస్లో చేరిన వారందరికీ శిరస్సు వంచి ఆహ్వానం పలుకుతున్నా అని.. అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన కాంగ్రెస్ అనుకూల ఫలితాలే.. లోక్ సభ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలకులకు గత పది సంవత్సరాల్లో ప్రజలు గుర్తు రాలేదని, వారి ప్రభుత్వం పడిపోయాకనే జనం ద్యాస మొదలైందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత బీఆర్ ఎస్ కు లేదని, కొత్త ప్రభుత్వాన్ని విమర్శించడానికి కనీసం సిగ్గుండాలి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరుగుతుందని..గుణపాఠం తప్పదని తెలిపారు. మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే బీ జే పీ నీ నమ్మొద్దని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జే పీ రెండూ ఒకటే అని విమర్శించారు.

నన్ను ఆశీర్వదించండి..: రఘురాం రెడ్డి

ప్రజా సేవ కోసం, సోనియమ్మ పిలుపుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అని.. ప్రజలంతా ఆశీర్వదించాలని కాంగ్రెస్ లోక్ సభ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి అన్నారు. దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో.. ఎన్నికల సమన్వయ కర్త తుళ్లూరి బ్రహ్మయ్య, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, తోట దేవి ప్రసన్న, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సీ పీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య,సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీ పీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, చీకటి కార్తీక్, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టీ యు సీ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండీ.రజాక్, విప్లవ రెడ్డి, టీజేఎస్ నాయకులు రామనాథం, సుందర్లాల్, కోరిస్ బాల ప్రసాద్, వెంకటేష్ రియాజ్ , అహ్మద్, కనకరాజు అమ్ములు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## కొనసాగుతున్న 2 రాష్ట్రాల బండ లాగు బల ప్రదర్శన పోటీలు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య (జయరాజ్) ఏప్రిల్ 27:** సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయ మహోత్సవం పురస్కరించుకుని శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మఠం పల్లి వివి హైస్కూల్ మైదానంలో 2 తెలుగు రాష్ట్రాల ఎద్దుల బండ లాగు బల ప్రదర్శన పోటీలు 2వ రోజు కొనసాగుతున్నాయనీ శుభోదయ యువజన సంఘం అధ్యక్షులు గాదె జయ భరత్ రెడ్డి తెలిపారు. 2వ రోజు శనివారం 6 పండ్ల విభాగం పోటీలు జరిగాయి. బహుమతుల వివరములు మొదటి బహుమతి 50 వేల రూపాయలు దాతలు బోయపాటి మర్రెడ్డి మరియు క్రీస్తు శేషులు రాయరెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుడు బోయపాటి చిన్న ఇన్నారెడ్డీ 2వ బహుమతి 40 వేల రూపాయలు దాత క్రీస్తుశేషులు ఆధునికస్పారెడ్డి సుందరమ్మ వారి జ్ఞాపకార్థం వారి కుమారులు పాపిరెడ్డి ఫాతిమారెడ్డి ఆదూరి ద్వితేష్ రెడ్డి 4వ బహుమతి 20 వేల రూపాయలు దాత క్రీస్తు శేషులు గొల్లవారి శివ రెడ్డి మరియు బోయపాటి అందియాస్ రెడ్డి వారి జ్ఞాపకార్థం వారి మనుమలు గొలమారి జ్యోతి రెడ్డి చిన్న ఆరోగ్యరెడ్డి 5వ బహుమతి 15 వేల రూపాయలు దాత క్రీస్తు శేషులు తుమ్మ చిన్నపరెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు తుమ్మ జోసెఫ్ రెడ్డి మరియు క్రీస్తు శేషులు తుమ్మ చిన్నపరెడ్డి తండ్రిమిరెడ్డి వారి జ్ఞాపకార్థం వారి మనుమలు తుమ్మ విజయ రెడ్డి వినయ్ రెడ్డి 6వ బహుమతి 12 వేల రూపాయలు దాత క్రీస్తు శేషులు మేకల కొండారెడ్డి వేరోనికమ్మ వారి జ్ఞాపకార్థం వారి మనుమడు తుమ్మ విజయ్ కిషోర్ రెడ్డి 7వ బహుమతి 10 వేల రూపాయలు దాత క్రీస్తు శేషులు బాసాని అన్నపురెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు బాసాని రాకేష్ రెడ్డి

## భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సీపీఎం అభ్యర్థి ని గెలిపించండి - వేముల బిక్షం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ ఎం మండలంలోనీ పుల్లయ్య గూడెం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ఆద్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేయడమైనది, ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ, కులాలు మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య, వైద్యం, సాగు, త్రాగు, కార్మిక మరియు నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం ను నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ లో వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న నాయకులందరూ ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకున్న మద్యం, డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని భువనగిరి పార్లమెంటు పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట విజయాలను స్మరిస్తూ మతతత్వ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థల అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీలను ఓడించాలని రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భాష బోయిన బుగ్గయ్య బత్తిని లింగయ్య బత్తిని స్వామి చంద్రయ్య ఉడుతలయాకమ్మ అండాలు బత్తిని పూలమ్మ రామ నరసయ్య జయమ్మ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూల్చి వేత యత్నం ..

- మహిళలపై దాడులు తగవు.
- నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్.
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు



**ఖమ్మం :** కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగా ఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు , ఒక డోజర్ నూ తీసుకొని , ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం , ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు . వెంటనే నిందితులను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించి , బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు డిమాండ్ చేశారు . శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు , మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు . కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని , ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు . పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు . స్థానిక పోలీసులు కొందరు , మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు . వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు . నిన్న మొన్నటి వరకు బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు . ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు . జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా , బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.కె .నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం , మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు . ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని , ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు . ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని , పోలీసులు దీనిపై ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ , ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , వివిధ ప్రజా సంఘాలు , మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి , ఉష , ఝాన్సీ , చందు , కృష్ణవేణి, సుశీల బాయ్ , స్వాతి , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ పాల్గొన్నారు .

## తపాలా జీవిత బీమా లో చేసిన సేవలకు మేడి అంజయ్య కు సన్మానం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** కూరెళ్ల బిపిఎం తపాలా జీవిత బీమా భువనగిరి సబ్ డివిజన్లో గ్రామీణ ప్రజల ద్వారా ఆర్ పి ఎల్ ఐ చేసి రెండవ స్థానం లో నిలిచిన కూరెళ్ల బిపిఎం మేడి అంజయ్యకు నల్గొండ డివిజన్ సూపర్డెంట్ రఘునాథ స్వామి చేతుల మీదుగా సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కె భూమయ్య,ఐపిఒ రవికుమార్, మేలు ఒర్సిల్, బాలకృష్ణ,యాదయ్య బిపిఎం లు సురేష్,లక్ష్మీ నర్సయ్య,శివ,మురళి ,నవ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు మృతి

- మృతదేహాలకు నివాళులుర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ కొడుకు సాయికుమార్ చాడ గ్రామంలో సమీప బందువుల ఇంట్లో ఎల్లమ్మ పండుగకు హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళు లుర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా వుంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మపాపయ్య, ఆత్మకూరు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన

కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ కొడుకు సాయికుమార్ చాడ గ్రామంలో సమీప బందువుల ఇంట్లో ఎల్లమ్మ పండుగకు హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం వారి కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రాయిపల్లి మాజీ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ ఆత్మకూరు ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,వెంకన్న సత్యనారాయణ,వెంకటేష్ నాగరాజు, మహేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణకి ఘన సన్మానం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో శనివారం రోజున విశ్వకర్మ జర్నలిస్టు సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మా ఆత్మీయ మిత్రుడు సీనియర్ జర్నలిస్టు పి లక్ష్మీనారాయణ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ మల్లేష్ కీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా
అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయాలని ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల ద్వారా స్కీముల ద్వారా విశ్వకర్మ జర్నలిస్టులకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.
విశ్వకర్మ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, సీనియర్ జర్నలిస్టు దాత్రాక్ దయాకర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిగప్పుల శ్రీనివాస్ టీ జే యూ సభ్యులు గడ్డమీ సత్యనారాయణ ,శివ తదితరులు పాల్గొన్నారు.